క్లుప్తంగా

కొనసాగుతున్న మౌన ఆవేదన



విద్యారణ్యపురి: ప్రభుత్వ కళాశాలలోని కాంట్రాక్టులెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ జవాబ పత్రాల మూల్యాంకనం కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామంలో మౌన ఆవేదన పేర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా క్యాంపు ఆఫీసర్ డీఐఈఓ గోపాల్, ఆ కళాశాల ప్రిన్సిపాల్ ధర్మేంద్రకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొప్పిశెట్టి సురేష్, విజయమోహన్, రాజిరెడ్డి, గణపతి, గణేష్, భాస్కర్, రవికిరణ్, అనిల్, రాధాకృష్ణ, ఉపేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి ఆదర్శ పథకం

హసన్‌పర్తి: కల్యాణ లక్ష్మి దేశంలోనే ఆదర్శ పథమకని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. నగరంలోని 2, 56 డివిజన్లకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే హనుమకొండలోని తన స్వగృహంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సునీల్‌కుమార్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జంగా కుమార్, మణీందర్ నాథ్, మార్కెట్ డైరెక్టర్ గనిపాక విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



ఖిలా వరంగల్: ఇటీవల హనుమకొండలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సెలక్షన్స్–2023 పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం కరీమాబాద్ రోడ్డులోని న్యూ కౌటిల్యాస్ ఎస్.ఏ. హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో విజయం సాధించారు. ఎ.శషాంక్, కె.సాయిచరణ్, ఎస్.సాత్విక్, ఎల్.సాయి కార్తీక్ ప్రథమ స్థానాల్లో నిలువగా ఎ.అక్షయ, కె.రక్షిత, సీహెచ్. సిద్ధార్థ కృష్ణ, జి.సాయిబాలాజీ, వి.విజయవర్ధన్, జి.సాయి హర్షిత, ఎం.సాయి రూపిణిలు ద్వితీయ స్థానంలో నిలిచారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత, కరస్పాండెంట్ కోడం శ్రీధర్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు.

శంకుస్థాపన

వరంగల్ చౌరస్తా: వరంగల్ 27వ డివిజన్‌లో రూ.4.7కోట్ల అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ



కాజీపేట: వేసవి సెలవుల నేపథ్యంలో కాజీపేట పట్టణంలో బాలబాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో మాస్టర్ కుమార్ ఉచితంగా శిక్షణను అందిస్తున్నారు. ఎండలు మండిపోతుండటంతో పాఠశాలలకు ప్రభుత్వం ఒకపూట సెలవులను ప్రకటించింది. ఈ నేపథ్యంలో మాస్టర్ కొలిపాక కుమారస్వామి దాదాపు పాతికమంది బాలబాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో తర్ఫీదు నిస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పిల్లలు హాజరై ఉచిత శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

నేటి నుంచి ఆత్మీయ సమ్మేళనం

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈనెల 12న నుంచి మే 29 వరకు బీఆర్‌ఎస్‌పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12 నుంచి 17 వరకు ప్రతి డివిజన్‌లో కార్యకర్తలకు బొట్టుపెట్టే కార్యక్రమాలు, 18 నుంచి 24వరకు కార్యకర్తలు, కార్పొరేటర్లు, ఇతర నాయకులతో ఎమ్మెల్యే నరేందర్ సమావేశాలు ఉంటాయని వివరించారు. ఈనెల 25న ఉదయం 10గంటల నుంచి 35వ డివిజన్ ఆత్మీయ సమావేశం ఉంటోందని, ఈసమావేశంలో 2వేల మంది కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మే7న డివిజన్ కార్మికులు, అనుబంధ సంఘాలతో సమీక్ష సమావేశం, 8న కార్మికుల సభ్యత్వం, లేబర్ కార్డు ప్రచారం ఉంటుందని తెలిపారు. 9నుంచి 11వరకు బీఆర్‌ఎస్ ఆన్‌లైన్ సభ్యత్వాలు, 13 నుంచి 29వ తేదీవరకు 23 డివిజన్లలో వేర్వేరుగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ఉంటాయని పార్టీనేతలు పేర్కొన్నారు.

మహనీయుడు.. మహాత్మా పూలే

పేదల అభ్యున్నతి కోసం నిరంతరం తపించిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించిన వ్యక్తి పూలే అని అన్నారు. మంగళవారం ఆయన జయంతి సందర్భంగా వాడవాడలా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజహితం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



నివాళులర్పిస్తున్న నాయిని రాజేందర్‌రెడ్డి, తదితరులు



నివాళులర్పిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ బాధ్యులు



విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో..



హన్మకొండ: వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో..



కరీమాబాద్: నివాళులర్పిస్తున్న కార్పొరేటర్



యూనివర్సిటీ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో..



కేయూ క్యాంపస్: కేయూలో..



నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ బాధ్యులు



న్యూశాయంపేట : సీపీఎం జిల్లా కార్యాలయంలో..



బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

అనాథసేవ దైవ సేవతో సమానం



మాట్లాడుతున్న గవర్నర్ వెంకటేశ్వర్‌రావు

హసన్‌పర్తి: అనాథ సేవ దైవ సేవతో సమానమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎస్.వెంకటేశ్వర్‌రావు అన్నారు. లయన్స్‌క్లబ్ హసన్‌పర్తి ఆధ్వర్యంలో మంగళవారం అనాథలకు రెండు క్వింటాళ్ల బియ్యం, 400కుర్చీలు, 40చీరెలు, ఐదు సీలింగ్ ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్, హసన్‌పర్తి చేస్తున్న సేవలను కొనియాడారు. జిల్లా సర్వీస్ ప్రోగ్రాంల్లో భాగంగా హసన్‌పర్తి క్లబ్‌కు పది సిమెంట్ బల్లలు, బాడీ ఫ్రీజర్, కుట్టు మిషన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గవర్నర్‌ను సత్కరించారు. లయన్స్‌క్లబ్, హసన్‌పర్తి అధ్యక్షుడు గంట బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి ఉప జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి, రెండో ఉప జిల్లా గవర్నర్ చంద్రశేఖర్, డాక్టర్ అజిత్‌కుమార్, రజనీకాంత్ శ్యాంసుందర్, కృపాకర్, శ్రీనివాస్, సుధీర్, యాదగిరి, పాపిశెట్టి శ్రీధర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.

బుద్ధభవన్‌లో అంబేడ్కర్ జయంతోత్సవాలు



మాట్లాడుతున్న డాక్టర్ అంబేడ్కర్

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ 5వ డివిజన్‌లోని బుద్ధభవన్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అంబేడ్కర్ తెలిపారు. కుమార్‌పల్లిలోని బుద్ధభవన్‌లో మంగళవారం అభివృద్ధి కమిటీతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 13, 14వ తేదీల్లో నిర్వహించే ఉత్సవాలను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు సాయంత్రం 4 గంటలకు బుద్ధభవన్ నిర్మాణంలో చమటోడ్చిన పెద్దలను సన్మానించనున్నట్లు తెలిపారు. రెండో రోజు విద్యార్థులకు వివిధ క్రీడల్లో పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ముగింపు సభ ఉంటుందని, అంబేడ్కర్ వాదులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బుద్ధభవన్ అభివృద్ధి కమిటీ కార్యదర్శి వంగల సుదర్శన్, నిర్వహణ కార్యదర్శి జితేందర్‌నాథ్, కోశాధికారి పీసరి లక్ష్మణ్, డాక్టర్ రాజ్‌సిద్దార్థ, లెనిన్, గొర్రె రవికుమార్, రాజలింగం, గోకారపు శ్యాం, సారయ్య, గణేష్, కిషన్, సంజయ్, వేణు, డీ.బాబు, కన్ని పాల్గొన్నారు.

జీసీజీటీఏ నూతన కార్యవర్గం ఎన్నిక



జీసీజీటీఏ కేడీసీ కార్యవర్గం



పింగిళి కళాశాల కార్యవర్గాన్ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమౌళి

విద్యారణ్యపురి: హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ పింగిళి మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణా గవర్నమెంట్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్(జీసీజీటీఏ) నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. కేడీసీ కళాశాల అధ్యక్షుడిగా ఎలిశాల అశోక్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఇందిరానయినాదేవి, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ ఎస్.కిరణ్, కోశాధికారిగా జి.సుజాత, రాష్ట్ర కౌన్సిలర్లుగా డాక్టర్ ఎ.మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ కె.సునీత ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ప్రభాకర్, కొండ గణేష్ వ్యవహరించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి అభినందించారు. పింగిలి కళాశాల అధ్యక్షురాలిగా డాక్టర్ డి.పార్వతి, కార్యదర్శిగా డాక్టర్ స్నేహాలతారెడ్డి, కోశాధికారిగా మంగమ్మ ఎన్నికయ్యారు. భాస్కర్, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి అభినందించారు.

టీ సేవ్ లోగో ఆవిష్కరణ



లోగోను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాజీపేట రూరల్: హనుమకొండ జిల్లా వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిరుద్యోగులు, విద్యార్థుల కోసం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్.షర్మిల ఏర్పాటు చేసిన టీ–సేవ్ (తెలంగాణ స్టూడెంట్స్ యాక్షన్ ఫర్ వెకన్సీస్ అండ్ ఎంప్లాయిమెంట్) లోగోను ఆవిష్కరించంఆరు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మారంరెడ్డి కొటిల్‌రెడ్డి మాట్లాడారు. షర్మిల నేతృత్వంలో నిరుద్యోగులు, విద్యార్థుల కోసం ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పరకాల నియోజకవర్గం కోఆర్డినేటర్ మల్లేషం గౌడ్, హనుమకొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు జెన్నారపు మహేష్, నాయకులు నెమలిపురి రఘు, మసూద్, రాజు, సూరిబాబు, విజయ్, రత్నం, శోభారాణి, సునీత, కోమల, రమాదేవి షాలిని, వినయ్, అఖిల్, డేవిడ్, నిఖిల్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే డాక్టర్ కందాల శోభారాణి యాది సభ పోస్టర్‌ను మంగళవారం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌డీఎల్‌సీఈ ప్రాంగణంలో పీడీఎస్‌యూ, ఎంఎస్‌ఎఫ్, కుర్మా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేయూ సీడీసీ డీన్ ఆచార్య రాంచంద్రం మాట్లాడుతూ.. సామాజిక సమస్యలపై పోరాడిన పీడిత ప్రజల గొంతుక కందాల శోభారాణి అని అన్నారు. విద్యార్థి సంఘాల బాధ్యులు నర్సింహారావు, మంద భాస్కర్, గుండేటి సుమన్, ఆకాష్, ప్రవీణ్, వినయ్, రాకేష్, శశికుమార్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధిపై కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ



పనులు ప్రారంభిస్తున్న విజయ్ భాస్కర్

హన్మకొండ: వరంగల్ మహానగర అభివృద్ధిపై సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ టీఎన్జీవోస్ కాలనీలోని ముదిరాజ్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణ పనులను 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజుతో కలిసి విజయ్ భాస్కర్ మంగళవారం ప్రారంభించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక నిధులతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, బీఆర్‌ఎస్ 58వ డివిజన్ అధ్యక్షుడు కండేరావు నర్సింహారావు, ఇమ్మడి రాజు, శ్రావణ్, వడ్డేపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూడండి

వరంగల్ చౌరస్తా: వరంగల్ ప్రాంతంలోని 15 డివిజన్లలో నల్లాల నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారిందని, పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. గుడ్ ఫ్రైడే నుంచి రెండు, మూడు రోజులకోమారు నల్లాలకు నీళ్లు వస్తున్నాయని, తక్కువ సమయం, ప్రెషర్‌తో సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. సమయపాలనకు అనుగుణంగా నీటి సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, లాజర్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న విజయ్‌చందర్ రెడ్డి

హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని రెడ్‌క్రాస్ సొసైటీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అంతకు ముందు సొసైటీ కార్యాలయంలో జ్యోతి బా పూలే జయంతిని జరుపుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఈ.వి.శ్రీనివాస్ రావు, పాలకవర్గ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస్, బొమ్మినేని పాపిరెడ్డి, పెద్ది వెంకటనారాయణగౌడ్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు శివదేవ్, జన్ను కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సరుకు అధికం.. ధరలు దారుణం!

మార్కెట్‌కు 50 వేలకు పైగా వచ్చిన మిర్చి బస్తాలు

- వర్షాల వల్ల క్వాలిటీ లేదంటున్న వ్యాపారులు
- క్వింటాకు రూ.2 వేల నుంచి 4 వేలు తగ్గింపు



వరంగల్ మార్కెట్‌కు వచ్చిన మిర్చి బస్తాలు

వరంగల్: ఏనుమాములలోని వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే మిర్చి బస్తాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈక్రమంలో ధరల తగ్గుదల రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. సోమవారం అధికారిక లెక్కల ప్రకారం 46,163 బస్తాలు, మంగళవారం సుమారు 50 వేల బస్తాలు మిర్చి అమ్మకానికి మార్కెట్‌కు వచ్చింది. సోమవారం తేజ రకం క్వింటాకు గరిష్టంగా రూ.23,200లు కనిష్టంగా రూ.16500లు, యూఎస్–341 గరిష్టంగా రూ.22,200లు కనిష్టంగా రూ.17,000లు, దేశీరకం రూ.80వేల నుంచి రూ.50 వేలు ధరలు పలికాయి. అదే మంగళవారం తేజ రూ.22,700–17,000లు, యూఎస్–341 రూ.21,300–16,500, దేశీరకం రూ.76 వేల నుంచి రూ.65 వేలు పలకడంతో ఒకే రోజులో రూ.4 వేలు తగ్గించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మిగిలిన రకాలకు కూడా ఇదే విధంగా.. ధరలు తగ్గిస్తున్నారని రైతులు అంటున్నారు. ఇటీవల పడిన వడగళ్ల వానతో మిర్చిలో నాణ్యత లేదన్న సాకు చూపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నాణ్యత ఉన్నప్పటికీ వడగళ్ల పేరుతో ధరలు తక్కువగా.. నిర్ణయిస్తున్నారని రైతులు వాపోతున్నారు.నాణ్యత నిర్ణయం కచ్చితంగా జరిగితే రైతులకు అదనంగా ధరలు పలికే అవకాశాలున్నాయని రైతు సంఘాల నాయకులు తెలిపారు.

తక్కువ ధర ఇస్తున్నారు..



అక్షిత్ రకం మిర్చిని 30 గుంటల భూమిలో సాగు చేశాను. వడగళ్ల వాన పడింది. దీంతో 7 క్వింటాళ్ల మిర్చి వచ్చింది. వారం క్రితం ఈరకానికి క్వింటాకు రూ.25 వేలు ధర పలకగా.. ఇప్పుడు రూ.18 వేలు ఇస్తామని వ్యాపారులు అంటున్నారు. ఒకే సారి రూ.7వేలు తగ్గించడం అన్యాయం. ఈవిషయంపై అధికారులు దృష్టి సారించాలి.

– సాయికృష్ణ, రైతు, చిట్యాల మండలం, భూపాలపల్లి జిల్లా

వర్షాలకు పంట పాడైంది



రెండెకరాల్లో మిర్చి సాగు చేశాను. రూ.2లక్షలు పెట్టుబడి అయ్యింది. మొదటి కాత క్వింటాకు రూ.23 వేలు పడింది. వడగళ్ల వాన పడడంతో పంట డ్యామేజీ అయ్యింది. క్వింటాకు రూ.15 వేలు ధర ఇస్తామన్నారు. ఒకే సారి 8వేలు తగ్గించడం సరికాదు. పెట్టుబడి వచ్చే పరిస్థితుల్లేవు.

– రమేశ్, రైతు, నవాబ్‌పేట

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి



నిరుద్యోగులతో మాట్లాడుతున్న రాకేష్‌రెడ్డి

హన్మకొండ/రామన్నపేట : హనుమకొండలో ఈ నెల 15న నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిలు ఏనుగుల రాకేష్ రెడ్డి, చందుపట్ల కీర్తి రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని రీజినల్ గ్రంథాలయంలో ఉద్యోగ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులను కలిసి నిరుద్యోగ మార్చ్‌కు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమాల గడ్డ మన ఓరుగల్లు కేంద్రంగా పురుడుపోసుకున్న ఏ ఉద్యమం కూడా ఓటమి చెందలేదన్నారు. సీఎం కేసీఆర్ సోయితప్పిన పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన 30 లక్షల నిరుద్యోగులకు అండగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ×నిరుద్యోగ మార్చ్‌ï ఒక ప్రజా ఉద్యమంగా మారడం ఖాయమన్నారు. ఇది కొలువుల మీద ఆశలు పెట్టుకున్న లక్షలాది కుటుంబాలకు, నిరుద్యోగ తల్లిదండ్రులకు భరోసానిచ్చే మార్చ్ అని అన్నారు. మన ఓరుగల్లు గడ్డ మీద జరిగే ఈ నిరుద్యోగ మార్చ్‌ను నిరుద్యోగ యువత ఆవేశాన్ని, ఆక్రోశం, ఆవేదన ప్రతిబింభించెలా, ప్రభుత్వం దిగొచ్చేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా.. వరంగల్ నగరంలోని మట్టెవాడలో గల ఎస్ఎస్‌కే సేవా సమాజ్‌లో నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడారు. నిరుద్యోగ మార్చ్‌కు యువత తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్‌బాబు, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, బాకం హరిశంకర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మతల్లి పండుగ



పూజలు చేస్తున్న భక్తులు, నాయకులు

కాజీపేట రూరల్: కాజీపేట 48వ డివిజన్ దర్గా పవన్‌నగర్‌లో మంగళవారం ఎల్లమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. ఎల్లమ్మతల్లి ఆలయానికి భక్తులు, నాయకులు తరలివచ్చి పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బీజేపీ మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం మాట్లాడుతూ.. ప్రతి 5 సంవత్సరాలకోసారి ఎల్లమ్మతల్లి పండుగ ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఏడాది 15వ సంవత్సరం ఎల్లమ్మతల్లీ పండుగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నార్లగిరి రామలింగం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు, బీజేపీ నాయకులు, పవన్‌నగర్ ప్రజలు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

ఖిలా వరంగల్: ఈనెల 13న తూర్పు నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ.. అంబేడ్కర్ విగ్రహాలకు పాలతో శుద్ధి చేయనున్నట్లు ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు రాజు తెలిపారు. మంగళవారం 33వ డివిజన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 13న బైక్‌ర్యాలీ నిర్వహిస్తూ, తూర్పులోని అంబేడ్కర్ విగ్రహాలను పాలతో శుద్ధి చేసి, 14న డాక్టర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వీరస్వామి, జనార్ధన్, కోటి, వీరస్వామి, సుదర్శన్, నర్సింగం పాల్గొన్నారు.

సామాజిక సేవలతో గుర్తింపు



సన్మాన గ్రహీతలతో రోటరీ క్లబ్ సభ్యులు

వరంగల్: సమాజంలో సామాజిక సేవలతోనే వ్యక్తులకు గుర్తింపు వస్తుందని టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు బేతి అశోక్ అన్నారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ఒకేషనల్ అవార్డ్స్‌లను అందించారు. కార్యక్రమంలో బి.సూర్యనారాయణ, శ్యామ్, అశోక్, శ్రీకర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను ఆక్రమిస్తే చర్యలు

కరీమాబాద్: నగరంలోని లేఅవుట్ స్థలాల్లో రోడ్లను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని కుడా జేపీఓ స్వామి అన్నారు. వరంగల్ 40వ డివిజన్ ఉప్పరోనికుంటలో మంగళవారం కుడా అధికారులతోపాటు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, కార్పొరేటర్ మరుపల్ల రవి పర్యటించారు. లే అవుట్, నాన్ లేఅవుట్ స్థలాలకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. రోడ్డు స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టవద్దని హెచ్చరించారు. ఈక్రమంలోనే 40 ఫీట్ల రోడ్డుకు సంబంధించి మార్కింగ్ ఇచ్చారు. ఏఈ ముజామిల్, జగదీశ్వర్, భగవాన్, నరేష్ పాల్గొన్నారు.

సన్మానం



యాకూబ్ ఖాన్ ను సన్మానిస్తున్న కార్పొరేటర్

న్యూశాయంపేట : నగరంలోని 43వ డివిజన్ రహమత్‌నగర్– 1 మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం ముగింపు సందర్భంగా తన ఇంటి వద్ద శిబిరం ఏర్పాటుకు సహకరించిన డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్ ఖాన్‌ను మంగళవారం కంటి వెలుగు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈదూరి అరుణ విక్టర్, కంటి వెలుగు కో ఆర్డినేటర్ సుజాత, డాక్టర్ అనూష, కల్పనా, దివ్య, శ్రీలత, భాగ్యలక్ష్మి, ఉషరాణి, మమత, స్పందన, బాబు, సాంబయ్య, కృష్ణ పాల్గొన్నారు.